

# సూరిగాడు

★

రచన :

శ్రీ వెంపలి వెంకటశివప్రసాద్.

బడి గంట గణగణ మ్రోగింది. అప్పటివరకు ఎప్పుడు గంటకొడతారా! అని ఎదురుచూస్తున్న సూరిగాడు పుస్తకాల సంచీ భుజాన్నేసుకొని, గబగబ అడు వేసుకుంటూ ఇంటిదారి పట్టేడు.

సూరిగాడికి పదకొండేళ్ళు. మ్యునిసిపాల్టీ బళ్ళో ఐదోతరగతి చదువుకుంటున్నాడు. వాడికసలు చదువుకోవాలని లేదు. సూరిగాడికి చదువంటే ఇష్టంలేక పోవడానికి కారణం వాడి ఇంటి పరిస్థితులే! సూరిగాడ్ని కొర్లమ్మే బలవంతగా బడికి పంపిస్తుంది. కొర్లమ్మ సూరిగాడి అమ్మ. ఎంకటసావి ఇంటిముఖం చూడకపోయినా, నాలుగిళ్ళలో పాచిపనిచేసి కొర్లమ్మ సూరిగాడ్ని చదివిస్తుంది. ఎంకటసావి, కొర్లమ్మ మొగడు. సూరిగాడికి అయ్య. పొద్దస్తమానం రిక్షాలాగి, పొద్దుపోయేక పూటుగాతాగి సావాలమ్మ పాకలో తొంగుంటాడు, ఇంటికి కానీ ఇవ్వడు. ఎంకటసావి పైసలివ్వకపోయినా కొర్లమ్మ విచారించదు. పొద్దుపోయేకైనా ఇంటికి చేరితే అంతే చాలనుకుంటుంది. పాపం కొర్లమ్మ అనుకున్న వేమీ జరగవు. ఎంకటసావి ఇంటికిరాడు.

సూరిగాడికి అయ్యంటే విపరీతమైనకోపం. అమ్మకు వారం రోజుల్నుంచి వంట్లో బాగాలేదని తెలిసి, పిలుపుకెళ్తే, 'ఇక్కడి కెందు కొచ్చేవురా ఎదవా!' అని తన్ని తగిలేసేడు. అంతే గాని ఇంటికిరాలేదు. పాపం! అమ్మకు జ్వరం చాలా ఎక్కువగావుంది. రెండ్రోజుల క్రిందట ధర్మాసుపత్రోళ్ళు ఇచ్చిన ఎర్రమాత్ర పుచ్చుకున్నా, జ్వరం తగ్గనేలేదు. వారం నుంచీ తిండీ లేక పోవడంతో అమ్మ మరీ నీరసించి పోయింది. అమ్మకు తనేమీ చేయలేకపోతున్నాడు. ఆలోచనలతో సూరిగాడి బుర్ర వేడెక్కిపోతోంది. గబగబ అడుగువేస్తు సూరిగాడి కాళ్ళు ఉన్నట్టుండి ఆగిపోయేయి, రోడ్డుమీద ఎండలో మిలమిల మెరుస్తున్న రూపాయి బిళ్ళముందు. సూరిగాడు కళ్ళు పెద్దవిచేసుకొని చూసేడు. భ్రమకాదు. రూపాయే! రూపాయి దేవుళ్ళాగుంది. ఎన్నెల్లాగుంది. ఆపదలో ఆదుకోడానికొచ్చిన దగ్గరి బంధువులాగుంది. నూరుపైసల

రాశిలాగుంది. సూరిగాడు ఒకసారి అటూ, ఇటూ చూసేడు. ఎవరూ రావడం లేదని నిర్ధారించుకొని, రూపాయి జేబులో వేసుకొని, మళ్ళీ నడక ఆరంభించేడు. ఈసారి సూరిగాడి కాళ్ళు ఇంటికేసి కాకుండా, బజారుకేసి వడుస్తున్నాయి. అమ్మ వారం రోల్నుంచీ ఏవీ తినలేదు. అమ్మకు ఏమైనా కొనాలి! సూరిగాడు తిన్నగా, రొట్టెల సాయిబు దుకాణం దగ్గరకెళ్ళాడు,

"ఈ రొట్టెంతండీ?" సూరిగాడడిగేడు.

"రూపాయి" రొట్టెల సాయిబు చెప్పేడు.

"ఒకటివ్వండి" సూరిగాడు అన్నాడు.

రొట్టెలసాయిబు సూరిగాడిచేతికి రొట్టెఇచ్చి, రూపాయికోసం చెయ్యిచాపేడు. సూరిగాడు జేబులో చెయ్యిపెట్టేడు రూపాయికోసం. రూపాయి లేదు! తన చిరుగుల జేబులో ఉండడం ఇష్టంలేక ఎటో వెళ్ళి పోయింది రూపాయి. సూరిగాడు కళ్ళు తేలేసేడు. రూపాయి ఇవ్వకపోతే సాయిబు రొట్టెఇవ్వడు. ఎలాఐనా సరే! అమ్మకు రొట్టె తీసుకెళ్ళాలి, సూరిగాడు ఆలోచిస్తున్నాడు.

"అరే! రూపాయి త్వోరగా ఇయ్ జీ!" రొట్టెలసాయిబు తొందర చేస్తున్నాడు.

సూరిగాడు రొట్టెను పుస్తకాలసంచీలో వేసుకొని పరుగు లంకించుకున్నాడు.

"చోర్! చోర్!" సాయిబు అరుస్తున్నాడు. "దొంగ! దొంగ!" అని అరుస్తూ, జనం సూరిగాడి వెంటపడ్డారు. సూరిగాడు, సత్తువకొద్దీ పరుగెత్తి, జనానికి దొరక్కుండా తప్పించుకున్నాడు. "దొంగ! దొంగ!" అన్న కేకలు పూర్తిగా దూరమైపోయేయి. సూరిగాడు అమ్మకు దగ్గరౌతున్నాడు రొట్టెతోసహా! ఇంటికివచ్చి చూచింది అమ్మనికాదు, అమ్మ శవాన్ని.



LPC

ఎల్. పి. సి. మోనోబ్లాకు రెండు స్టేజి డీప్ వెల్

- జెట్ పంపులు -

రెండుస్టేజి పంపులు ఎక్కువగా అతిప్రెషర్‌లో సాధారణ జెట్ పంపుకన్నా నీళ్ళ నందించును.

ఎంత లోతైన బావినుంచి అయినా సరే మా మోనోబ్లాకు జెట్ పంపు సెట్టులు అతిసులువుగా మీకు నీళ్ళు అందించును.

½ H.P. నుంచి 5 H.P. వరకు దొరకును.



———————— : వివరములకు : ————————

Grams: "NAIDUBROS" Phone: Office: 22409 Works; 22757

THE EL-P-EM INDUSTRIALS

393, Mettupalayam Road (P.B. No. 1053) COIMBATORE-641002